# బాలల గేయాలు

ఒకనాడు పిల్లలు చిన్న చిన్న పాటలు పాడుతూనో, చెంగు చెంగని గెంతుతూ ఆటలు ఆడుతూనో ఇంటికి, పరిసరాలకి సందడిని తెచ్చేవారు. ఇంటిల్లిపాదికీ ఆనందాన్ని పంచేవారు. నేడు అలాంటి సన్నివేశాల్ని చాలా అరుదుగా చూస్తున్నాము. పిల్లల ఆహ్లాదం కోసం ఇక్కడ అక్కడ విన్నవి కన్నవి పాటలు, ఆటలు మీ ముందుకు తేవాలనే మా ఈ చిన్ని ప్రయత్నమే ఈ శీర్షిక. మీకు తెలిసిన పాటలు, ఆటలు నలుగురితో పంచుకొనేందుకు మాకు పంపించండి.

## చెమ్మ చెక్క

చెమ్మ  చెక్క -
 చేరెడేసి మొగ్గ
అట్లుపొయ్యంగ -
 ఆరగించంగ
ముత్యాల చెమ్మచెక్క -
 ముగ్గు లెయ్యంగ
రత్నాల చెమ్మచెక్క -
 రంగు లెయ్యంగ
పగడాల చెమ్మచెక్క -
 పందిరెయ్యంగ
పందిట్లో మా బావ పెండ్లి చెయ్యంగ
చూచి వద్దాం రండి -
 సుబ్బరాయుడి పెండ్లి
మావాళ్ళింట్లో  పెండ్లి -
 మళ్ళీ వద్దాం రండి
దొరగారింట్లో పెండ్లి -
 దోచుకువద్దాం రండి!

## వ్యంగ్య పద్యాలు

మ్యావ్ మ్యావ్ పిల్లి
పాలకొరకు వెళ్ళి
మూత నెట్టి తాగ
మూతి కాలె బాగా!

మురుగులోన పంది
దొరులుతూనే ఉంది!
అందులోనె ఉంది
అమర సుఖం అంది!!